

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 333 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 04, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

ప్రజాస్వామ్యంలో.. ప్రజల బతుకులు!

అంధకారంలో అణగారిన వర్గాలు



రాజకీయ నాయకులే సామాన్య ప్రజల పాలిట శాపగ్రస్తులు.!

ప్రజలకు సేవ చేసినోడు రారాజు సేవ చేయనోడు రాక్షసుడు.

ప్రమాణాలు చేసి మాట తప్పేవాళ్లు పచ్చి మోసగాళ్లు.

కొన్ని రాష్ట్రాల్లో కొట్టుమిట్టాడుతున్న సామాన్యుల జీవితాలు.

రెక్కాడితే డొక్కాడని కుటుంబాలపై రెచ్చిపోతున్నారు.

రైతుల దగ్గర లంచాలు తీసుకుంటున్న అధికారులు.

సామాన్యులకు చేసే సేవ దైవ సేవతో సమానం.


గాఢాంధకారపు లోయను తలపిస్తున్న ప్రజల పేదరికం.

కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు పగలు ప్రతికారాలతో రగిలిపోతున్నారు.

కక్ష సాధింపు చర్యలు తిప్పికొడతాయన్న సంగతి మర్చిపోతున్నారు : డాక్టర్ బరిగెల శివ








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





ప్రజాస్వామ్యంలో ప్రజల బతుకులు రోజురోజుకూ దయనీయంగా మారుతున్నాయని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వస్తున్న రాజకీయ నాయకులు ప్రజాసేవను విస్మరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, చేసిన ప్రమాణాలు అధికారంలోకి వచ్చిన తర్వాత కనుమరుగవుతున్నాయని అన్నారు. పేదరికం, నిరుద్యోగం, నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాలు సతమతమవుతున్నాయని పేర్కొన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే లంచాల కోసం వేధిస్తున్నారన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా కాకుండా నిర్లక్ష్యానికి నిలయాలుగా మారుతున్నాయని విమర్శించారు. ప్రజాసేవ పేరుతో పదవులు పొందినవారు వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలంటే పాలకులు, అధికారులు తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

‘దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు’.. అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!

అమిత్ షా హైదరాబాద్ పర్యటనపై

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విమర్శలు

ప్రభుత్వం తప్పులు చేస్తే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్

బెదిరింపులకు భయపడబోమని స్పష్టీకరణ

ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు

బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని

డిమాండ్



4



తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం సమీక్ష

ప్రాజెక్టు పురోగతిపై ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చ

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహణ

మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచన

ముంపునకు గురయ్యే భూముల పూర్తి వివరాలు సిద్ధం చేయాలని ఆదేశం

ముంపు సమస్యలు, పరిహారం అంశాలపై చర్చ

హైదరాబాద్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్) :

తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ముంపు ప్రభావిత భూముల వివరాలు, పరిహారానికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా దృష్టి సారించాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు

ఢిల్లీ వేదికగాబ బగ్గుమంటున్న విభేదాలు

ప్రజాసేవ కన్నా విభేదాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు

సీనియర్ నాయకులకు సైతం తప్పని మనస్పర్థలు

క్రమశిక్షణ కమిటీకి తలనొప్పిగా మారిన నాయకుల అంతర్గత విభేదాలు



హస్తం పార్టీలో అంతా అయోమయం..

నాయకుల మధ్య సమన్వయం శూన్యం! : డాక్టర్ బరిగెల శివ

3

డైరెక్టర్ నవీన్ నికోలస్‌తో డా. బరిగెల శివ ఆత్మీయ భేటీ

హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఇరువురు

డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డా. బరిగెల శివ

పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రముఖులు

విద్యారంగానికి సంబంధించిన అంశాలపై చర్చ

ఆత్మీయ వాతావరణంలో సాగిన మర్యాదపూర్వక కలయిక

6



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

‘దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు’.. అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!

అమిత్ షా హైదరాబాద్ పర్యటనపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విమర్శలు
ప్రభుత్వం తప్పులు చేస్తే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్
బెదిరింపులకు భయపడబోమని స్పష్టీకరణ
ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్) :

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పులు చేస్తుంటే కేంద్ర హోంశాఖకు ఉన్న అధికారాలను ఉపయోగించి వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. జనాలను పోగేసి దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ పేరు చెబితే బీజేపీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నందునే వారి ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అడ్లూరి డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలు కోరుతున్నా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటని నిలదీశారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా వెనుక అదానీ, అంబానీ ఉన్నారని ఆరోపించిన ఆయన, దేశ సంపదను ఆ ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల ప్రక్రియపై బీజేపీని లక్ష్యంగా చేసుకుని అడ్లూరి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

పతంజలి కల్తీ నెయ్యిపై కొరడా.. రూ.9 కోట్ల సరుకు స్వాధీనం!

మహారాష్ట్రలో ఆహార భద్రతా అధికారుల భారీ దాడులు.. 19 సంస్థల లైసెన్సులు నిలిపివేత



మహారాష్ట్ర(జై భీమ్ న్యూస్)

ఆహార కల్తీపై మహారాష్ట్ర ఆహార, ఔషధ పరిపాలనా శాఖ అధికారులు కఠిన చర్యలకు దిగారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆహార వ్యాపారులపై కొరడా ఝళిపించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.9 కోట్ల విలువైన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పతంజలి ఆయుర్వేద్ పంపిణీదారుతో పాటు మొత్తం 19 ఆహార వ్యాపార సంస్థల అనుమతి పత్రాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ దాడుల్లో రూ.20.20 లక్షల విలువైన 2,279.7 లీటర్ల నెయ్యిని కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆహార పదార్థాల నాణ్యత, భద్రత విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలే!

ఆహార కల్తీ అనేది సాధారణ ఉల్లంఘన కాదు.. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యానికి సంబంధించిన తీవ్రమైన సమస్య. నిత్యావసర ఆహార పదార్థాల్లో కల్తీ జరిగితే సామాన్య ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. పెద్ద సంస్థలైనా, చిన్న వ్యాపారులైనా ఆహార నాణ్యత విషయంలో బాధ్యతగా వ్యవహరించాల్సిందే. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే వారిపై నిరంతర తనిఖీలు నిర్వహించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కాకతీయ యూనివర్సిటీలో ఎమ్మెల్సీ ఆత్మీయ సమావేశం

పట్టభద్రులు ఆలోచించి ఓటేయాలి: ఎమ్మెల్సీ కేఆర్ నాగరాజు



హనుమకొండ, 3 నవంబర్ 2026, (జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆత్మీయ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రులు, అధ్యాపకులు, విద్యార్థులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాధాన్యతను వివరించారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతుల గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు కీలకమని అన్నారు. నిరుద్యోగ యువత సమస్యలు, విద్యారంగ అభివృద్ధి, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం వంటి అంశాలపై సమర్థంగా మాట్లాడగల నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు, ఓటరు నమోదుపై కూడా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఆలోచించి సరైన అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా యువత భవిష్యత్తుకు, విద్యారంగ అభివృద్ధికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి మద్దతు తెలిపి ఆయన విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కుడా చైర్మన్ గుండు సుధారాణి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజల బతుకులు

అంధకారంలో అణగారిన వర్గాలు.
రాజకీయ నాయకులే సామాన్య ప్రజల పాలిట శాపగ్రస్తులు.!
ప్రజలకు సేవ చేసినోడు రారాజు సేవ చేయనోడు రాక్షసుడు.
ప్రమాణాలు చేసి మాట తప్పేవాళ్లు పచ్చి మోసగాళ్లు.
కొన్ని రాష్ట్రాల్లో కొట్టుమిట్టాడుతున్న సామాన్యుల జీవితాలు.
రెక్కాడితే డొక్కాడని కుటుంబాలపై రెచ్చిపోతున్నారు.
రైతుల దగ్గర లంచాలు తీసుకుంటున్న అధికారులు.
సామాన్యులకు చేసే సేవ దైవ సేవతో సమానం.
గాఢాంధకారపు లోయను తలపిస్తున్న ప్రజల పేదరికం.
కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు పగలు ప్రతికారాలతో రగిలిపోతున్నారు.
కక్ష సాధింపు చర్యలు తిప్పికొడతాయన్న సంగతి మర్చిపోతున్నారు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పేద ప్రజల కష్టసుఖాల్లో రాజకీయ నాయకుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు రాజకీయ పార్టీలకు అతీతంగా సేవ చేయగలిగినప్పుడే ప్రజాధారణ పొందుకోగలరని తెలిపారు. దేశంలో పేద ప్రజలు కడుపునిండా ఆహారం తినడానికి నోచుకోలేని గడ్డు పరిస్థితులు నెలకొల్పబడ్డాయని పేర్కొన్నారు. ప్రజలు కొనుగోలు చేసుకుంటున్నా బియ్యం ధర కింటానికి 8000 చేరడంతో నిరుపేద కుటుంబాలు బియ్యం కొనుగోలు చేసుకునే పరిస్థితి లేక,అన్నం తినే పరిస్థితులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయని మండిపడ్డారు. ప్రజల ఓట్లను స్వాహా చేసుకుంటున్న రాజకీయ నాయకులు అంతా ప్రజాసేవ అంటే పెద్దగా పట్టింపు లేని వాళ్ళుగా ఉంటున్నారని రాజకీయ నాయకుల స్వభావం కడుకటోరంగ మారిపోతుందని దానికి కారణం రాజకీయ నాయకులు పైస సంపాదనతో పాటు వ్యాపార మోజులో పడి ప్రజాసేవను ప్రజల కష్టాలను పూర్తిగా విస్మరిస్తున్నారని బాధపడ్డారు. రాజకీయ పార్టీల ప్రభుత్వాలది కాల పరిమితులు పూర్తి కాగానే ఇతర పార్టీలు అధికారంలోనికి రావడం సాధారణంగా జరిగిపోతున్న రాజకీయ ప్రక్రియ కాగా గెలుపొంది అధికారంలోనికి వచ్చిన రాజకీయ పార్టీలు పగలు ప్రతికారాలతో కక్ష సాధింపు చర్యలను బలోపేతం చేస్తూ రాజకీయ పార్టీల ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే పాలన కొనసాగిస్తూ ప్రజాసేవను మర్చిపోతున్నారని నిజానికైతే ప్రజాసేవ చేయడం కోసం మాత్రమే ఎన్నిక చేయబడిన ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల బ్రతుకులను బాగుపరచాల్సింది పోయి సొంత లాభాలను ఆశిస్తూ వ్యక్తిగత అభివృద్ధిని పెంపొందించుకుంటున్నారే తప్ప ప్రజల కష్టాలలో పాలు పంపులు పంచుకుంటూ ప్రజల బ్రతుకులను బాగు చేద్దామన్న ఆలోచనలు,ఆకాంక్షలు లేకుండా పోతుందన్నారు.

నమ్మిన ప్రజలను నట్టేట ముంచుతున్నారు..

ప్రజాస్వామ్యంలో పేద ప్రజల బ్రతుకులు మాత్రమే గందరగోళంలో, శిథిలావస్థలో ఉంటున్నాయని తెలుపుతూ రాజకీయ నాయకులను నమ్ముకుని ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై కాస్తంతైన ఎన్నికల్లో గెలిచిన రాజకీయ నాయకుని ప్రభావం ఉంటుందేమోనని ఆశించిన ప్రజలకు పెద్ద ఎత్తున బంగపాటు కల్పించబడుతూ ఏ రాజకీయ నాయకుడినైతే ప్రజలు నమ్మి గెలిపించుకున్నారో అదే రాజకీయ నాయకుడు ప్రజాసేవకు శాపగ్రస్తుడిలా మారి పేద ప్రజలను పట్టించుకోకపోవడం రాజకీయ అధికార పదవి మోసమని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో, పశ్చిమ బెంగాల్లో మహారాష్ట్రలో, మధ్యప్రదేశ్లో గుజరాత్ లో, ఢిల్లీలో రాజకీయ నాయకుల పాలన అత్యంత దరిద్రంగా మారిందని ప్రజలను చూసి విసుగు చెందే పరిస్థితిలకు రాజకీయ నాయకుల అహంకారపు స్వభావం చేరుకోవడం రాజకీయ పాలకులకు పేద ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదని తేలిపోతుందన్నారు. ప్రతి రాష్ట్రంలో పేద ప్రజలు మాత్రమే వలస కూలీలకు వెళ్లిపోయి కష్టాలను ఎదుర్కొంటుండగా సొంత ప్రాంతాల్లో గెలిచిన రాజకీయ నాయకుడు మాత్రం ఆయా ప్రాంతాలను 10 సంవత్సరాలు 15 సంవత్సరాలు 20 సంవత్సరాలు రాజకీయ పదవిని గుత్తపట్టుకున్నట్లుగా ప్రవర్తిస్తుండడం రాజకీయ విద్వేషాన్ని బలపరుస్తుందన్నారు. నాయకుడిలో మార్పు రానంత కాలం నాయకత్వంలో మార్పు రానంత కాలం ప్రజలు కష్టాలను అనుభవిస్తూనే ఉంటారని తెలియజేశారు. 10 సంవత్సరాల కాలంలో రాజకీయ నాయకుడు అనేవాడు తనను అత్యంత బలంగా తనను అత్యంత విశ్వాసంగా నమ్మినటువంటి సాధారణ ప్రజలను మాత్రమే మోసం చేస్తున్నారని సూటిగా నిలదీశారు. రాజకీయ స్వార్థాన్ని అంటిపెట్టుకొని జీవిస్తున్న ప్రతి రాజకీయ నాయకుడు పేద ప్రజల సేవ అనేసరికి పట్టింపు లేని స్వభావాన్ని కనపరుస్తున్నారని బాహాటంగా హెచ్చరించారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు నిర్వహించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ప్రజాసేవను పూర్తిస్థాయిలో విస్మరిస్తున్నాయని అన్నారు. ఒకవైపు రాజకీయ నాయకులు పేద ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశం లేనప్పటికీ ప్రభుత్వ వ్యవస్థలతోనైనా పేద ప్రజలకు సేవలు అందించబడాలని సహాయాలు అందించబడాలని కోరుకోవాల్సింది పోయి ప్రభుత్వ వ్యవస్థలను కూడా పేద ప్రజలకు సేవలు అందనివ్వకుండా రాజకీయ నాయకులే అడ్డుపడుతున్నారని పలు రాష్ట్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితిని గమనిస్తుంటే పూర్తి స్థాయిలో అర్థమవుతుందన్నారు.

ప్రమాణాలు పచ్చి అబద్ధాలు..

ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చూసినా ప్రతి రాజకీయ నాయకుడు ప్రతి ప్రభుత్వ అధికారి ప్రజా సేవ కోసం కష్టపడి పని చేస్తామంటూ ప్రమాణాలతో కూడిన హామీలను ఇస్తున్నప్పటికీ దేశవ్యాప్తంగా ప్రజల బ్రతుకులు ఇంత దరిద్రంగా మారడాన్ని గమనిస్తుంటే రాజకీయ నాయకులు గాని ప్రభుత్వ సంస్థలలోని అధికారులు కానీ ప్రజాసేవపై చేస్తున్న ప్రమాణాలు వచ్చి అబద్దాలు లాగా పరిగణించాలంటూ హెచ్చరించారు. రాజకీయ నాయకుడికైనా ప్రభుత్వ అధికారికైన సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఏ ఒక్కరికైనా మనస్సాక్షి అనేది వాళ్ళ ఆత్మ గౌరవాన్ని బలపరిచే విధంగా ఉంటుందని ముఖ్యంగా నిజాయితీగా పని చేయాలనుకునే రాజకీయ నాయకుడు ప్రభుత్వ అధికారి ప్రమాణం చేసినప్పుడు దానికి 100శాతం కట్టుబడి ఉండాలని అలా కాకుండా ప్రమాణాలతో కూడిన ప్రతిజ్ఞలను మరిచిపోయినట్లు నటిస్తూ పెడచెవిన పెడుతూ మోసగించడం ప్రమాణాలను పచ్చి అబద్దాల రూపంలో బలపరచుకొని ఆత్మసాక్షిని ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టి అమ్ముకుంటున్నారని హెచ్చరించారు. అధికారం అనేది ప్రజా జీవితానికి మేలు చేసేదిగా ఉండాలి కానీ కీడు చేసేదిగా ఉండకూడదు అన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు ప్రజాసేవ అనగానే ప్రమాణాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పాలకవర్గాలు అధికార వర్గాలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్నామంటూ నమ్మబలుకుతూ విలువైన ప్రమాణాలతో ప్రజలను ప్రలోభ పెడుతున్నారని అన్నారు. రాజకీయ నాయకులైన ప్రజాప్రతినిధులైన ప్రభుత్వ అధికారులైన రహస్యంగా నిర్వహించే పనుల కోసం ఎక్కువగా పరితపిస్తున్నారు తప్ప నిజాయితీగా చేయాలనే పనులపై శ్రద్ధను కనపరచకపోవడం పైగా కాలయాపనతో కదం తొక్కడం ప్రజాసేవకు పూర్తి ఆటంకాలను సృష్టిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోలేని పరిస్థితిలో ఉండడానికి గల కారణం వాళ్ళు ముందస్తుగా చేసిన ప్రమాణాలన్నీ మర్చిపోయి పచ్చి అబద్దాలతో పరిపాలన కొనసాగించడం ఆనవాయితీగా పెట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వ అధికారులను నమ్మి ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలు ప్రజాసేవను జరిగిస్తున్నామని అనుకుంటుండగా ప్రభుత్వాలను ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను బలంగాను విశ్వాసం గాను నమ్ముకున్నటువంటి ప్రజలు మాత్రం దేనికి నోచుకోకుండా ఒంటరిగా మిగిలిపోతున్నారని బాధ వ్యక్తం చేశారు మొత్తం మీదుగా ప్రజాస్వామ్యంలో ప్రజల బ్రతుకులు దినదినానికి దయనీయంగా మారిపోవడానికి సామాన్య ప్రజలపై పాలకులకు శ్రద్ధ లేకపోవడం ప్రభుత్వ అధికారులకు పట్టింపు లేకపోవడం ప్రజా ప్రతినిధులకు ప్రేమానురాగాలు లేకపోవడం చాలా స్పష్టంగా కనిపిస్తుందని వెల్లడించారు.



ఆధునిక సాంకేతికతతో సుస్థిర వ్యవసాయం వైపు రైతులు

నేల ఆరోగ్యం, ప్రకృతి వ్యవసాయం, డ్రోన్ సాంకేతికతపై కేవీకే మామునూర్‌లో రైతులకు అవగాహన

మామునూర్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)



రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ అరుణ్ జ్యోతి సూచించారు. క్షేత్ర సంరక్షణ అభియాన్--రబీ 2026, జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మామునూర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పురుగుమందుల సురక్షిత వినియోగంపై శిక్షణతో పాటు వ్యవసాయ డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 96 మంది పురుషులు, 30 మంది మహిళలు కలిపి మొత్తం 126 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ జ్యోతి మాట్లాడుతూ నేల ఆరోగ్యం, సహజ వనరుల పరిరక్షణ, సమతుల్య పోషక యాజమాన్యం, వ్యవసాయంలో మహిళల కీలక పాత్ర గురించి రైతులకు వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఏ. రాజు మాట్లాడుతూ భూసార క్షీణతను నివారించేందుకు సుస్థిర వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ, రబీ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. పురుగుమందులను అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలని, పిచికారీ సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలను తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగం, సమగ్ర పోషక యాజమాన్యం, నేల సారవంతత పెంపు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ద్వారా ఆధునిక వ్యవసాయ యంత్రాలను వినియోగించుకోవడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని డాక్టర్ ఏ. రాజు వివరించారు. వ్యవసాయ డ్రోన్ల ద్వారా పంటలకు సకాలంలో పిచికారీ చేయడం వల్ల సమయం, శ్రమ ఆదా అవుతాయని తెలిపారు. డ్రోన్ల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి పరిమితులు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల గురించి రైతులకు వివరించారు. ఎరువుల సమర్థ వినియోగంపై ఐఎఫ్ఎఫ్‌సీఓ ప్రాంతీయ మేనేజర్ అందించిన సూచనలను కూడా రైతులకు తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం పశుసంవర్ధక శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పశువుల ప్రాధాన్యతను వివరించారు. సైలేజ్ తయారీ విధానం, పశుగ్రాస యాజమాన్యం, ఎల్‌నినో ప్రభావిత పరిస్థితుల్లో పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.

మిరప పంటలో డ్రోన్ పిచికారీ ప్రదర్శన

కార్యక్రమంలో భాగంగా మిరప పంటలో వ్యవసాయ డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారీని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయంలో ఎలా వినియోగించాలి, దాని వల్ల కలిగే ప్రయోజనాలు, పిచికారీ సమయంలో పాటించాల్సిన భద్రతా జాగ్రత్తలను రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు. కార్యక్రమంలో ఐఎఫ్ఎఫ్‌సీఓ ప్రాంతీయ మేనేజర్ విషాల్, మల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీధర్, గ్రామ సర్పంచ్ దొర వీరయ్య తదితరులు పాల్గొన్నారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, సురక్షిత సస్యరక్షణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకుంటే తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు

ఢిల్లీ వేదికగాబ బగ్గుమంటున్న విభేదాలు.
ప్రజాసేవ కన్నా విభేదాలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు.
సీనియర్ నాయకులకు సైతం తప్పని మనస్పర్థాలు.
క్రమశిక్షణ కమిటీకి తలనొప్పిగా మారిన నాయకుల అంతర్గత విభేదాలు.
హస్తం పార్టీలో అంతా అయోమయం..
నాయకుల మధ్య సమన్వయం శూన్యం! : డాక్టర్ బరిగెల శివ

ఢిల్లీ జై భీమ్ న్యూస్:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నాయకుల మధ్య అయోధ్య లోపిస్తూ అంతర్గత విభేదాలు పతాక స్థాయిలో పెరిగిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ గుర్తు చేశారు.ఢిల్లీ వేదికగా పలువురు కాంగ్రెస్ నేత గొడవలు జరిగినట్లు రాష్ట్రవ్యాప్తంగా చర్చ నడుస్తుందన్నారు. మరోవైపు ఎంపీ గడ్డం. వంశీకృష్ణ మంత్రి శ్రీధర్ బాబుల మధ్య విభేదాలు మరొక్కసారి వెలుగులోనికి వచ్చాయని పేర్కొన్నారు. నాయకుల విభేదాలపై కింది విధంగా స్పందించారు.

ఢిల్లీలో బహిర్గతమైన విభేదాలు.. బహిరంగ వేదికలపై నేతల మాటల యుద్ధం.. కార్యకర్తలకు దిక్కెవరు?

హైదరాబాద్: తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు రోజురోజుకూ బహిర్గతమవుతున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య వివిధ అంశాలపై నెలకొన్న విభేదాలు పార్టీ ప్రతిష్ఠకు సవాల్‌గా మారుతున్నాయి. నాయకుల మధ్య సమన్వయం కొరవడటం, ఒకరిపై మరొకరు బహిరంగంగా విమర్శలు చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో అయోమయాన్ని పెంచుతోంది. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ నాయకుల మధ్య చోటుచేసుకున్న వివాదాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రి దామోదర రాజనర్సింహా, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మధ్య సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి నియామకం, ఇతర పార్టీ పదవుల విషయంలో వాగ్వాదం జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి. మరోవైపు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వర్గాల మధ్య కూడా విభేదాలు తెరపైకి వచ్చాయి.

ఢిల్లీ కార్యక్రమం చుట్టూ వివాదం

ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి కొందరు నాయకులు హాజరుకాకపోవడంపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ వ్యంగ్యంగా స్పందించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్‌లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవద్దంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీలోని విభేదాలను మరింత బహిర్గతం చేశాయి. పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం, నాయకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వంటి అంశాల్లో ఒకే విధమైన విధానం ఉండాలనే ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి.

నిధుల కేటాయింపుపై ఎమ్మెల్యేల అసంతృప్తి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తమ నియోజకవర్గాలకు నిధులు, అభివృద్ధి పనుల బిల్లుల విడుదల విషయంలో ప్రభుత్వంపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. మంత్రుల నియోజకవర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ఇతర ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలు ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం ఉందా లేదా అనే ప్రశ్నను రాజకీయ వర్గాల్లో లేవనెత్తుతున్నాయి.

కార్యకర్తల పరిస్థితి ఏమిటి?

పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించడం




లేదనే అసంతృప్తి కూడా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. సుదీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పక్కనపెట్టి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు గతంలోనూ వినిపించాయి. నాయకుల మధ్య విభేదాలు, పదవుల కోసం పోటీలు, నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరుతో పార్టీ కార్యకర్తలు ఎవరిని అనుసరించాలో తెలియని పరిస్థితి ఏర్పడుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అధిష్ఠానం జోక్యం చేసుకుంటుందా?

తెలంగాణ కాంగ్రెస్‌లో సమన్వయం లోపం, అంతర్గత విభేదాలపై గతంలోనూ పార్టీ అధిష్ఠానం దృష్టి సారించింది. నాయకుల మధ్య ఐక్యత, ప్రభుత్వానికి పార్టీ సంస్థాగత వ్యవస్థకు మధ్య సమన్వయం అవసరమని సూచించినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే వరుసగా చోటుచేసుకుంటున్న వివాదాలు పార్టీ నాయకత్వానికి కొత్త సవాలుగా మారుతున్నాయి. ఈ విభేదాలకు అధిష్ఠానం ఎలా ముగింపు పలుకుతుంది? నాయకుల మధ్య సమన్వయం సాధిస్తుందా? పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు భరోసా కల్పిస్తుందా? అన్నది ఇప్పుడు రాజకీయంగా ఆసక్తికరంగా మారింది అధికారంలో ఉన్న పార్టీకి నాయకుల మధ్య ఐక్యతే బలం. అంతర్గత విభేదాలు బహిరంగమైతే నష్టపోయేది పార్టీ మాత్రమే కాదు.. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలు కూడా.


టీచర్లకు టీజీటెట్ మాక్ టెస్ట్

జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి



వరంగల్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)

టీజీటెట్ ఇన్-సర్వీస్ టీచర్స్-2026 పరీక్షకు సంబంధించి ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)కు ఉపాధ్యాయులను సన్నద్ధం చేసేందుకు వరంగల్ జిల్లాలో మాక్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంపై అవగాహన కల్పించడంతో పాటు, అసలు పరీక్షను సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధం చేయడం కోసం నవంబర్ 5, 6 తేదీల్లో రెండు కేంద్రాల్లో మాక్ టెస్ట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నవంబర్ 5న నర్సంపేటలోని బిట్స్ కేంద్రంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు చెన్నారావుపేట, ఖానాపూర్ మండలాల ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నెక్కొండ, నర్సంపేట మండలాల ఉపాధ్యాయులకు మాక్ టెస్ట్ నిర్వహించనున్నారు. అదే రోజు ఉరుసుగుట్టలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఖిల్లా వరంగల్, నల్లబెల్లి మండలాల ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దుగ్గొండి, గీసుగొండ, సంగెం మండలాల ఉపాధ్యాయులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తారు. నవంబర్ 6న ఇదే కేంద్రంలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వరంగల్ మండల ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల ఉపాధ్యాయులకు మాక్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ మాక్ టెస్ట్‌కు మొత్తం 217 మంది ఉపాధ్యాయులను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. కేటాయించిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా మాక్ టెస్ట్‌కు హాజరై కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంపై పూర్తి అవగాహన పొందాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సాంకేతిక, మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మాక్ టెస్ట్‌ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎన్. ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు.



జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము
వరంగల్ జిల్లా, తేది: 03.11.2026

పత్రిక ప్రకటన

స్పెషల్ టీజీ టెట్ – ఇన్ సర్వీస్ టీచర్స్ – నవంబర్ 2026 పరీక్షకు సంబంధించి మాక్ టెస్ట్ నిర్వహణ.

వరంగల్ జిల్లాలో స్పెషల్ టీజీ టెట్ – ఇన్ సర్వీస్ టీచర్స్ – నవంబర్ 2026 పరీక్షను ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (Computer Based Test – CBT) రూపంలో నిర్వహించనున్న నేపథ్యంలో, ఉపాధ్యాయులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంపై అవగాహన కల్పించేందుకు మరియు పరీక్షకు సన్నద్ధం చేసేందుకు **శేది 5 మరియు 6 నవంబర్, 2026** న మాక్ టెస్ట్ (Mock Test) నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మాక్ టెస్ట్ వరంగల్ జిల్లాలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, ఉరుసుగుట్ట, ఖిలా వరంగల్ మరియు BITS, నర్సంపేట నందు నిర్వహించబడుతుంది. మండలాల వారీగా అభ్యర్థులకు కేటాయించిన తేదీ మరియు సమయాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

TGTET-In-service Teachers- 2026, in online mode as Computer Based Test (CBT)
Conduct of 'Mock Test' for practice

S.No.	Center	Date	Session	Working Mandal	Alloted Teachers
1	BITS, Narsampet	05.11.2026	09.30 am to 12.30 pm	CHENNARAOPETA	15
2				KHANAPUR	12
3			02.00 pm to 05.00 pm	NEKKONDA	9
4				NARSAMPET	21
5	Birla Open Minds Internatinal School, Urus Gutta	05.11.2026	09.30 am to 12.30 pm	KHILLA WARANGAL	24
6				NALLABELLY	16
7			02.00 pm to 05.00 pm	DUGGONDI	15
8				GEESUGONDA	17
9				SANGEM	9
10		06.11.2026	09.30 am to 12.30 pm	WARANGAL	33
11				PARVATHAGIRI	18
12			02.00 pm to 05.00 pm	RAIPARTHY	14
13				WARDHANNAPET	14
	Grand Total				217

కావున, సంబంధిత ఉపాధ్యాయ అభ్యర్థులందరూ తమకు కేటాయించిన తేదీ, సమయానికి పరీక్షా కేంద్రానికి హాజరై ఈ మాక్ టెస్ట్‌లో పాల్గొనాలని సూచించడమైనది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంపై పూర్తి అవగాహన పొందాలని, అసలు పరీక్షకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారి
03/11/26
వరంగల్ జిల్లా.

కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.4.57 లక్షలు : ఈవో పి. ప్రసాద్

భీమదేవరపల్లి, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది సమక్షంలో నిర్వహించారు. ఈ లెక్కింపును ఈవో పి. ప్రసాద్, పరిశీలకుల ఆధ్వర్యంలో చేపట్టారు. హుండీ ద్వారా మొత్తం రూ.4,57,235 నగదు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో నోట్ల రూపంలో రూ.4,28,047, నాణేల రూపంలో రూ.29,188 లభించినట్లు వెల్లడించారు. అలాగే హుండీలో మిశ్రమ వెండి 398 గ్రాములు, మిశ్రమ బంగారం 600 మిల్లీగ్రాములు లభించాయి. విదేశీ కరెన్సీలో మొత్తం మూడు అమెరికన్ డాలర్ల నోట్లు లభించాయి. ఇందులో ఒక డాలర్ విలువ కలిగిన రెండు నోట్లు, 20 డాలర్ల విలువ కలిగిన ఒక నోటు ఉన్నట్లు అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి, సిరిసిల్ల ప్రతినిధులు, శ్రీ సరస్వతి సేవా సమితి, కొత్తకొండ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, భక్తులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపు ప్రక్రియను అధికారులు పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించారు.

వృద్ధురాలి ఇంట్లో చోరీ.. ఐదు తులాల బంగారం అపహరణ

భీమారం, నవంబర్ 3 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాయుపుత్ర కాలనీలో వృద్ధురాలి ఇంట్లో ఇద్దరు గుర్తుతెలియని మహిళలు చోరీకి పాల్పడిన ఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సుమారు 2:30 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్. రవికుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. వాయుపుత్ర కాలనీలో నివాసం ఉంటున్న 70 ఏళ్ల కేసర్ల జయప్రద ఇంటికి సుమారు 30 ఏళ్ల వయస్సు కలిగిన ఇద్దరు గుర్తుతెలియని మహిళలు వచ్చారు. కొంతసేపు ఆమెతో మాటలు కలిపిన అనంతరం, ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా తీసుకుని అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో జయప్రద ధరించిన రెండు బంగారు గాజులు సుమారు మూడు తులాలు, ఒక బంగారు గొలుసు సుమారు రెండు తులాల బరువు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తంగా సుమారు ఐదు తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీకి పాల్పడిన ఇద్దరు గుర్తుతెలియని మహిళల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. అలాగే ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. వృద్ధులు, ఒంటరిగా నివసించే మహిళలు అపరిచిత వ్యక్తులను నమ్మి ఇంట్లోకి అనుమతించకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద ఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

అనుమతులు లేని ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

హన్మకొండ డీఐఈఓ దిష్టిబొమ్మ దగ్ధం
డీఎస్‌పీ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ





హన్మకొండ,3 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

హన్మకొండ నగరంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా హన్మకొండలోని అశోక జంక్షన్ వద్ద జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రేజొనెన్స్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు డీఐఈఓకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారుల నుంచి స్పందన రాకపోవడం విచారకరమన్నారు.నగరంలో సుమారు తొమ్మిది రేజొనెన్స్ జూనియర్ కళాశాలలకు అనుమతులు లేవని, అగ్నిమాపక భద్రతతో పాటు ఇతర ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారని ఉప్పుల శివ ఆరోపించారు. కళాశాలలపై ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా ప్రైవేటు యాజమాన్యాలకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత కళాశాలలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే వాటిని మూసివేయడంతో పాటు బాధ్యులైన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే డీఐఈఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఏ జిల్లా నాయకులు కమల్, వెంకటేష్, అభినయ్, గోవర్ధన్, సంపత్, శివరామ్, అమీర్ పాషా, జాషువా, రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలి

సీపీఎం హన్మకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి



హన్మకొండ, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ రామ్‌నగర్‌లోని సుందరయ్య భవన్‌లో మంగళవారం సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యుడు పొట్లపల్లి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. కరువు నివారణకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించడంలో విఫలమైందని విమర్శించారు. రైతులకు పంటల సాగుపై శాస్త్రీయ సూచనలు ఇవ్వకుండా, పంటలు వేయవద్దంటూ ప్రభుత్వం చెబుతున్న తీరు సరికాదని అన్నారు. పేద ప్రజలకు నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా లేదా తక్కువ ధరలకు అందించాలని ఆయన కోరారు. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ గత 30--40 సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని, ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న నిరుపేదలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్లు, తాగునీరు, ఇంటి మీటర్లు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు, మిషన్ భగీరథ పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అర్హులైన పేదలకు రెగ్యులరైజేషన్ పట్టాలు, ఇంటి నంబర్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో ముంపునకు గురవుతున్న పేదల కాలనీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం హనుమకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, సప్పిడి మనోహర్, జగనాల ఉప్పలయ్య, నకర కంటి సుకర్ణ, పకిడి రాణి, యజ్ఞం స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి కృషి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా సర్వోత్తం రెడ్డిని గెలిపించండి
ఉద్యోగులు, విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం
నాయిని రాజేందర్ రెడ్డి





హనుమకొండ, 3 నవంబర్ 2026, (జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి, ఉద్యోగులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీని సందర్శించే అవకాశం ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమన్నారు. ఎమ్మెల్యేలు గంద్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, ఖాళీ పోస్టులు, అధ్యాపకులు, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. శాసనమండలి సభ్యుడు బస్వరాజు సారయ్య కూడా సర్వోత్తం రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో గోల్డ్ మెడలిస్ట్‌గా చదివానని, అమెరికాలో రెండు మాస్టర్స్ డిగ్రీలు పొందానని తెలిపారు. కార్పొరేట్ రంగంలో పనిచేసిన అనుభవంతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ పోస్టులు పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్నాయని, కాంట్రాక్ట్ ఉద్యోగులు, పార్ట్‌టైమ్ ఉద్యోగులు, గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత ఉద్యోగులు, విద్యార్థులు, అధ్యాపకులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడతానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గంద్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, అజీజ్ ఖాన్, ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం పద్మశాలి బీసీ ఉద్యమ నాయకుడి ఎదురుచూపు

వరంగల్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)



వరంగల్ జిల్లా ఉరుసు కరీమాబాద్ 40వ డివిజన్‌కు చెందిన పద్మశాలి రాష్ట్ర నాయకుడు, బీసీ అభ్యుదయవాది ఆడెపు నగేష్ నేత ప్రస్తుతం తీవ్ర గాయాలతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని బర్న్స్ వార్డులో చికిత్స పొందుతున్నారు. కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య పరిస్థితులతో ఆయన తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఈ సమయంలో దాతలు, బీసీ సంఘాల నాయకులు, పద్మశాలి సంఘాల ప్రతినిధులు, మానవతావాదులు తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆడెపు నగేష్ నేత గత కొంతకాలంగా పద్మశాలి సమాజం, బీసీ వర్గాల సమస్యలపై తనవంతు కృషి చేస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు స్థానికులు తెలిపారు. బీసీ వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన ప్రస్తుతం ఆసుపత్రి బెడ్‌పై చికిత్స పొందుతుండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. నగేష్‌కు 2005 సంవత్సరంలో వివాహం కాగా, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. భార్యాభర్తల మధ్య ఏర్పడిన చిన్నచిన్న మనస్పర్థలు, కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆయన ఫోన్ ద్వారా తెలిపినట్లు సమాచారం. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం బర్న్స్ వార్డులో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు, ఇతర అవసరాలను భరించడం కుటుంబ సభ్యులకు భారంగా మారినట్లు సమాచారం. దీంతో తనకు ఆర్థిక సహాయం అందించాలని నగేష్ నేత దాతలను కోరుతున్నారు. తన పరిస్థితిని అర్థం చేసుకుని మానవతా దృక్పథంతో స్పందించి, తన చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆయన పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు. పద్మశాలి సంఘాలు, బీసీ సంఘాలు, వివిధ సామాజిక సంస్థలు, ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి నగేష్ కుటుంబానికి అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు. చిన్నదైనా, పెద్దదైనా తమకు తోచిన సహాయం అందించడం ద్వారా ఒక కుటుంబానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్థిక సహాయం అందించదలచిన దాతలు 9963304618 నంబర్‌ను సంప్రదించి నగేష్‌కు సహాయం అందించాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్న పరిస్థితుల్లో దాతల సహకారం ఎంతో అవసరమని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఖిలా వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అసలేం జరుగుతోంది?

ఒకే ఇంటి నంబరుతో 12 రిజిస్ట్రేషన్లు!
డాక్యుమెంట్ల వివరాలపై అనుమానాలు..
అధికారుల పర్యవేక్షణపై నిలదీత!



ఖిలా వరంగల్ , 3 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

ఖిలా వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే ఇంటి నంబరుతో 12 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు పేర్కొంటున్న అంశం పలు సందేహాలకు తావిస్తోంది. 2026లో 2064, 2063, 1995, 1254, 1253, 1252, 420, 419, 418 డాక్యుమెంట్ నంబర్లతోపాటు, 2025లో 8923, 2024లో 1584, 659 నంబర్లతో ఉన్న రిజిస్ట్రేషన్ల వివరాలు పరిశీలనకు అవసరంగా మారాయి. ఈ డాక్యుమెంట్లలోని ఆస్తుల సర్వే నంబర్లు, యాజమాన్య వివరాలు, సరిహద్దులు, ఇంటి నంబర్లను పరస్పరం సరిపోల్చారా? ఒకే ఇంటి నంబరుతో వేర్వేరు ఆస్తులకు రిజిస్ట్రేషన్లు జరిగి ఉంటే వాటి వెనుక ఉన్న వాస్తవాలేమిటి? అన్న ప్రశ్నలకు రికార్డులే సమాధానం చెప్పాలి. ఒకే ఇంటి నంబరు ఉండటం మాత్రమే అక్రమానికి ఆధారం కాకపోయినా, ఈ డాక్యుమెంట్లపై సమగ్ర పరిశీలన జరగాల్సిన అవసరం కనిపిస్తోంది.

సబ్‌రిజిస్ట్రార్ వెంకట్‌లాల్ బాధ్యత ఏమిటి?

సంబంధిత డాక్యుమెంట్ల పరిశీలనలో నిబంధనలు పాటించారా? ఆస్తుల యాజమాన్య పత్రాలు, ఇతర ఆధారాలను ధ్రువీకరించారా? ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారా? అన్న అంశాలపై స్పష్టత రావాలి. జిల్లా రిజిస్ట్రార్ ఈ డాక్యుమెంట్లను పరిశీలించారా? విచారణకు ఆదేశించారా? అధికారుల నుంచి వివరణ కోరారా? అన్నది కూడా కీలకమే. ఆరోపణలు వచ్చినంత మాత్రాన ఎవరినీ దోషిగా నిర్ధారించలేం. అదే సమయంలో ప్రజల ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లపై సందేహాలు తలెత్తినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయడం సరికాదు. సంబంధిత రికార్డులు, ధ్రువీకృత పత్రాలను పరిశీలించి బాధ్యతలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

విచారణకు ఆదేశిస్తారా.. వాస్తవాలు వెలికితీస్తారా?

ఒకే ఇంటి నంబరుతో 12 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వస్తున్న అంశంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. డాక్యుమెంట్లలోని ఆస్తి వివరాలు, సర్వే నంబర్లు, యాజమాన్య హక్కులు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఆధారాలతో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఎలాంటి తప్పిదం జరగలేదని తేలితే ఆ విషయాన్ని కూడా అధికారికంగా స్పష్టం చేయాలి. ఖిలా వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని ఈ వ్యవహారంపై జిల్లా రిజిస్ట్రార్ స్పందిస్తారా? ఉన్నతస్థాయి విచారణ చేపడతారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ప్రముఖ ఔషధ శాస్త్రవేత్త ప్రొఫెసర్ డాక్టర్ చంద్రకాంత్

కోకటే మరణం ఫార్మసీ విద్యారంగానికి తీరని లోటు
ఘన నివాళులర్పించిన కేయూ ఫార్మసీ కళాశాల
ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు
పరిశోధన, ఉన్నత విద్యాభివృద్ధికి విశేష సేవలు- ప్రొఫెసర్ గాదే సమ్మయ్య



కేయూ క్యాంపస్, 3 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

భారతదేశ ఫార్మసీ విద్యారంగంలో విశేష సేవలందించిన ప్రముఖ విద్యావేత్త, ఔషధ శాస్త్రవేత్త ప్రొఫెసర్ డాక్టర్ చంద్రకాంత్ కోకటే మరణం ఫార్మసీ రంగానికి తీరని లోటని కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ జనపరెడ్డి కృష్ణవేణి, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పేర్కొన్నారు. విద్య, పరిశోధన, పరిపాలన రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని నివాళులర్పించారు.కాకతీయ విశ్వవిద్యాలయానికి 2001 నుంచి 2004 వరకు ఉపకులపతిగా సేవలందించిన ఆచార్య సి.కె. కోకటే మరణం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌కు తీరని లోటని ఆచార్య గాదె సమ్మయ్య పేర్కొన్నారు. ఉపకులపతిగా ఉన్న సమయంలోనూ ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఫార్మాకాగ్నసీ, ఫోరెన్సిక్ ఫార్మసీ వంటి సబ్జెక్టులను విద్యార్థులకు బోధించిన విశిష్టత ఆయనకే దక్కుతుందని ఫార్మసీ ఆచార్యులు, పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకున్నారు.

ఫార్మసీ విద్యారంగంలో చెరగని ముద్ర

ప్రొఫెసర్ డాక్టర్ చంద్రకాంత్ కోకటే భారతదేశ ఫార్మసీ విద్యారంగంలో తనదైన ముద్ర వేశారు. విద్యాబోధనతో పాటు పరిశోధన, విశ్వవిద్యాలయ పరిపాలన, ఔషధ పరిశ్రమల అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఫార్మసీ రంగంలో నైపుణ్యం కలిగిన విద్యావేత్తగా, పరిశోధకుడిగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.నాగ్‌పూర్ విశ్వవిద్యాలయం నుంచి బి.ఫార్మసీ పట్టా పొందిన ఆయన, సాగర్ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఫార్మసీని బంగారు పతకంతో పూర్తి చేశారు. 1972లో ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో పీహెచ్‌డీ సాధించారు. జర్మనీలో పోస్ట్‌డాక్టోరల్ పరిశోధనలు నిర్వహించడంతో పాటు, 1986లో జర్మన్ అకడమిక్ ఎక్స్ఛేంజ్ సర్వీస్ (డీఏఏడీ) ఆహ్వానం మేరకు విజిటింగ్ సైంటిస్ట్‌గా పరిశోధనల్లో పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయ పరిపాలనలో కీలక బాధ్యతలు

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ విభాగాధిపతిగా, ప్రిన్సిపాల్‌గా, ఫార్మసీ ఫ్యాకల్టీ డీన్‌గా, ఇతర కీలక బాధ్యతల్లో సేవలందించారు. అనంతరం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇన్‌చార్జి ఉపకులపతిగా, కర్ణాటకలోని బెలగావిలో ఉన్న కేఎల్ఈ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా కూడా బాధ్యతలు నిర్వహించారు.ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఇండియన్ సొసైటీ ఆఫ్ ఫార్మాకాగ్నసీ అధ్యక్షుడిగా పనిచేసి ఫార్మసీ విద్య, పరిశోధన అభివృద్ధికి కృషి చేశారు. ఏఐసీటీఈ, యూజీసీ, నాక్, ఎన్‌బీఏ తదితర సంస్థల కమిటీలు, సలహా మండళ్లలోనూ సేవలందించారు.

పరిశోధన, పుస్తక రచనల్లో విశేష కృషి

ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రంగంలో పరిశోధనకు ఆయన విశేష ప్రాధాన్యతనిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా పత్రికల్లో 115కు పైగా పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు. ఏడు పుస్తకాలను రచించడంతో పాటు 17 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ, 40 మంది పీజీ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.ఫార్మాకాగ్నసీ, ఫార్మాస్యూటికల్ బయోటెక్నాలజీ వంటి అంశాలపై ఆయన రచించిన పుస్తకాలు ఫార్మసీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. ఔషధ మొక్కల నుంచి లభించే ఔషధ పదార్థాల నాణ్యత, స్వచ్ఛత, సమర్థతను శాస్త్రీయంగా నిర్ధారించడం, మూలికా ఔషధాల నాణ్యత నియంత్రణ, సంప్రదాయ వైద్య పరిజ్ఞానాన్ని ఆధునిక ఔషధ సాంకేతికతతో అనుసంధానించడం వంటి అంశాలపై ఆయన పరిశోధనలు చేశారు.

పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధానానికి ప్రాధాన్యత

ఫార్మసీ విద్యను ఔషధ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయాల్లో జరిగే పరిశోధనలు సిద్ధాంతాలకే పరిమితం కాకుండా సమాజానికి, ఔషధ పరిశ్రమకు ఉపయోగపడే ఆచరణాత్మక ఫలితాలను అందించాలని సూచించేవారు. నూతన ఔషధాల అభివృద్ధి, పరిశోధన, పరిశ్రమ--విద్యాసంస్థల భాగస్వామ్యం ద్వారా భారత ఫార్మసీ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్నది ఆయన లక్ష్యంగా ఉండేది.

అనేక పురస్కారాలు, అంతర్జాతీయ గుర్తింపు

తన విశిష్ట సేవలకు గుర్తింపుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 28కు పైగా పురస్కారాలు, గౌరవాలు అందుకున్నారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ నుంచి ఎమినెంట్ ఫార్మసిస్ట్ అవార్డు, అసోసియేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా నుంచి జీవితకాల సాఫల్య పురస్కారం వంటి గౌరవాలు పొందారు. అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ సమావేశాల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడంతో పాటు, విద్యా, పరిశోధనా కార్యక్రమాల కోసం సుమారు 35 దేశాలను సందర్శించారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకం

విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడం, నాణ్యమైన ఉన్నత విద్యను ప్రోత్సహించడం, ఫార్మసీ వృత్తికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం కోసం ఆచార్య కోకటే చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఆచార్యులు పేర్కొన్నారు. ఆయన మరణం ఫార్మసీ విద్యారంగానికి తీరని లోటని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పరిశోధన, విద్యా ప్రమాణాల అభివృద్ధికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

హైదరాబాద్ పాతబస్తీలో దారుణ హత్య..

కాపాడేందుకు వెళ్లిన వ్యక్తిపై కూడా దాడి

హైదరాబాద్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్) :

పాతబస్తీ కాంచన బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్ బాబా నగర్‌లో తెల్లవారుజామున దారుణ హత్య జరిగింది . సయ్యద్ ఒమర్ అలియాస్ మష్లా ఒమర్ అనే యువకుడిపై దుండగులు కత్తితో దాడి చేసి హత్య చేశారు. సంఘటన స్థలంలోనే ఒమర్ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం తో ఆధారాలు సేకరిస్తున్నారు. ఒమర్‌ను కాపాడేందుకు ప్రయత్నించిన సయ్యద్ అనే వ్యక్తిపై కూడా దుండగులు దాడి చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ హత్యను అమన్ ఖురేషి, అలీ భైసా అనే వ్యక్తులు చేసారని ఘటనాస్థలంలో ఉన్న కొందరు స్థానికులు తెలిపారు. మృతుడు ఒమర్ నేర చరిత్ర కలిగిన వ్యక్తి మద్యం, గంజాయి మత్తులో ఓ గ్యాంగ్ ని ఏర్పాటు చేసుకొని స్థానికులను బెదిరించడం, దాడులు చేయడం, డబ్బులు వసూలు చేయడం వంటి ఆరోపణలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, నిందితుల వివరాలపై పోలీసుల సిసి కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

గర్భిణుల ముందస్తు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి






గట్లకానపర్తి గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హన్మకొండ, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్) :

హనుమకొండ జిల్లా శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గట్లకానపర్తి గ్రామంలో గర్భిణుల ముందస్తు నమోదు (ఏఎన్‌సీ) ప్రక్రియను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత మూడు నెలలుగా గట్లకానపర్తి ఉపకేంద్ర పరిధిలో గర్భిణుల ముందస్తు నమోదు శాతం తక్కువగా ఉండటంతో, పరిస్థితిని మెరుగుపరిచేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు సూపర్‌వైజర్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయడంతో పాటు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజితను పర్యవేక్షణ బాధ్యతలకు నియమించారు. ఈ నేపథ్యంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య గట్లకానపర్తి గ్రామాన్ని సందర్శించి గర్భిణుల గుర్తింపు, ముందస్తు నమోదు ప్రక్రియపై అధికారులను, ఆరోగ్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎంతమంది గర్భిణులు ఏఎన్‌సీ నమోదు చేసుకున్నారు, ఇంకా ఎంతమంది నమోదు కావాల్సి ఉందనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల గుర్తింపు, ముందస్తు నమోదు సమయంలో ఎదురవుతున్న సమస్యలను సమీక్షించారు. ప్రతి గర్భిణిని గర్భధారణ ప్రారంభమైన మొదటి మూడు నెలల్లోనే గుర్తించి తప్పనిసరిగా ఏఎన్‌సీ నమోదు చేయించాలని సూచించారు. గర్భిణులకు నిర్దిష్ట సమయాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన మందులు, ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ఇంటింటి సర్వే నిర్వహించాలని, గ్రామంలో ఒక్క గర్భిణి కూడా ఏఎన్‌సీ నమోదుకు దూరంగా ఉండకుండా చర్యలు చేపట్టాలని డాక్టర్ అప్పయ్య సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసి గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిత, పీహెచ్ఎన్ శోభ, హెల్త్ సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మజ, ఎంపీహెచ్ఈఓ సంపత్, భద్రయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ నగర అభివృద్ధి ప్రాజెక్టుల డీపీఆర్‌లపై సమీక్ష





హన్మకొండ, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)

అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు సంబంధించి వరంగల్ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల సమగ్ర ప్రాజెక్టు నివేదికలపై (డీపీఆర్) కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగరానికి సంబంధించి స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం, ఖిలా వరంగల్ మోటు అభివృద్ధి, వరంగల్ బస్ స్టేషన్, హనుమకొండ చౌరస్తా అభివృద్ధి, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ తదితర ప్రాజెక్టుల డీపీఆర్‌లపై సమీక్షించారు. ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర వివరాలను జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర అధికారులకు వివరించారు. వరంగల్ నగరంలో భవిష్యత్‌లో వరదల సమస్యను నివారించేందుకు స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం అత్యవసరమని, ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే సిద్ధం చేసి ఆమోదం కోసం సమర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా ఖిలా వరంగల్ మోటు అభివృద్ధి, హనుమకొండ చౌరస్తా అభివృద్ధి, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను కూడా సిద్ధం చేసి సమర్పించినట్లు కలెక్టర్ వివరించారు. నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వరంగల్ నగరానికి సంబంధించిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల డీపీఆర్‌లపై కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ రవికుమార్, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ సచివాలయంలో భద్రతా అధికారులతో డా. బరిగెల శివ ఆత్మీయ భేటీ

విధి నిర్వహణలో పోలీసుల అప్రమత్తత అభినందనీయం
పటిష్ట భద్రతా ఏర్పాట్లపై అధికారులతో ఆత్మీయ పలకరింపు

హైదరాబాద్,3 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో భద్రతా విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ పోలీస్ డీసీపీ, సీఎస్ఓ దేవీదాస్, ఏసీపీ, సీఐ అన్నగార్లను జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్, ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు డా. బరిగెల శివ ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులతో మర్యాదపూర్వకంగా పలకరించుకుని పలు అంశాలపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు.



అప్రమత్తతతో భద్రతా విధులు

రాష్ట్ర పరిపాలనకు కీలక కేంద్రంగా ఉన్న సచివాలయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లతో గస్తీ నిర్వహిస్తూ సచివాలయ భద్రతను పర్యవేక్షిస్తున్న అధికారులను ఈ సందర్భంగా డా. బరిగెల శివ పలకరించారు.

ఆత్మీయంగా సాగిన సంభాషణ

అనుకోకుండా జరిగిన ఈ ఆత్మీయ కలయికలో వివిధ అంశాలపై చర్చించుకున్నారు. విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రాష్ట్ర పరిపాలనా కేంద్రానికి భద్రత కల్పిస్తున్న పోలీసు అధికారుల సేవలను డా. బరిగెల శివ అభినందించారు. పోలీసు శాఖ బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూ ప్రజా పరిపాలనకు భద్రత కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.మర్యాదపూర్వకంగా సాగిన ఈ కలయిక స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.



శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న డా. చాగంటి కోటేశ్వరరావు







వరంగల్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధి చెందిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త డా. చాగంటి కోటేశ్వరరావు మంగళవారం ఉదయం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు, ప్రధానార్చకులు, కార్యనిర్వహణాధికారి రామల సునీత పూర్ణకుంభం, వేదస్వస్తితో ఘన స్వాగతం పలికారు. అనంతరం డా. చాగంటి కోటేశ్వరరావు ముందుగా గోకులంలో గోప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం శ్రీ వల్లభ గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ మహామండపంలో అర్చకులు, వేదపండితులు డా. చాగంటి కోటేశ్వరరావుకు మహదాశీర్వచనం నిర్వహించారు. అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఆయన ప్రవచనం వినేందుకు వరంగల్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వరరావు, కమటం వేణుగోపాల్, మాడిశెట్టి సతీష్, కల్లూరి పవన్ కుమార్, చిదురాల అంజనీదేవి, పేరాల శ్రీనివాసరావు, రమేష్ చంద్ భంగ్, డా. వాసవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరుస తుఫాన్లు... ఏం జరుగుతోంది

విజయవాడ, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్) :


వారం రోజుల వ్యవధిలో ఏర్పడిన రెండు తుఫాన్లు ఏపీలో వర్షాభావాన్ని పూర్తిగా తగ్గించేశాయనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులపై ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు రెండు తుఫాన్లు చాలా మేలు చేశాయని విశ్లేషిస్తున్నారు. తుఫాన్ కారణంగా చాలా నష్టం జరిగినప్పటికీ, భారీ వర్షాల కారణంగా వేసవి సవాళ్లను అధిగమించేలా అవకాశం లభించిందని అంటున్నారు. ప్రస్తుతం చేతికందిన పంట కొంతవరకు దెబ్బతిన్నప్పటికీ, రెండో పంటకు పుష్కలంగా నీరు లభించిందని చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇటు రైతుకు అటు ప్రభుత్వానికి నష్టం జరిగినా, ఎల్ నినో ప్రభావం నుంచి రాష్ట్రం పూర్తిగా బయటపడటంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరట లభించినట్లేనని అంటున్నారు. ఎల్ నినో కారణంగా ఈ ఏడాది రాష్ట్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంది. సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో రాష్ట్రంలో దాదాపు 450 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు. పంట దిగుబడులు తగ్గిపోతాయనే ఆందోళన ఎక్కువ కావడంతో మార్కెట్లో అనేక రకాల సరకులకు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో ఎన్నడూ లేనట్లు నిత్యావసర వస్తువుల ధరలు నింగిని తాకుతున్నాయి. దీంతో ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని చెబుతున్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబును రాజకీయంగా ఇరుకన పెట్టేందుకు ప్రత్యర్థులు ఈ వాతావరణ పరిస్థితులను కూడా వాడుకుంటున్నారు. రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష నేతలతోపాటు తెలంగాణకు చెందిన ఒకరిద్దరు ఎమ్మెల్యేలు సైతం చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వర్షాలు కురవవు అనే సెంటిమెంటు ద్వారా రాజకీయం చేయాలని చూశారని అంటున్నారు. అయితే అనూహ్యంగా గత వారం రోజుల్లో రెండు తుఫాన్లు ఏర్పడటంతో రాష్ట్రం వర్షాభావ పరిస్థితుల నుంచి బయటపడిందని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత నెల 28న కోనసీమ తీరాన్ని తాకిన అర్నబ్ తుఫాన్ వల్ల శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు మంచి వర్షాలే కురిశాయి. ఈ వర్షాల కారణంగా 31 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాదాపు 20 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సమానంగా మేలు కూడా జరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదపు కోస్తా ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరిందని, అన్ని చెరువులు, రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయని చెబుతున్నారు. వాగులు, వంకలు, గెడ్డలు పొంగిపొర్లడంతో రానున్న వేసవికి తాగునీటి సమస్య తలెత్తే అవకాశం లేదని విశ్లేషిస్తున్నారు. వాస్తవానికి ఎల్ నినో కారణంగా 2027 జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని అంటున్నారు. దీనివల్ల తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. పొరుగున ఉన్న తెలంగాణలో ఇప్పటికే ఈ సమస్య మొదలైందన్న వార్తలు వస్తున్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

మురసు విపత్తు వేళ రైతులను ఆదుకోవాలి

సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్





కాకినాడ, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)

మురసు తుపాను ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు. పంటలు చేతికందే సమయంలో ప్రకృతి విపత్తు రూపంలో తుపాను రావడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టబడ్డారని ఆయన పేర్కొన్నారు. తుపాను ప్రభావంతో వరి పంటలతో పాటు ఉద్యాన, కూరగాయల పంటలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గోంగూర, తోటకూర, పాలకూర, వంకాయ, కాకరకాయ, చిక్కుడుకాయ, మిరపకాయలు తదితర కూరగాయల తోటలు నీటమునిగి పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ కూలీల కోసం భారీగా పెట్టుబడులు పెట్టి ఎంతో కష్టపడి పంటలు సాగు చేశారని, పంట చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా నష్టం వాటిల్లడంతో వారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. ఇప్పటికే పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు తుపాను నష్టం మరింత భారంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో సమగ్ర పంట నష్టం అంచనా వేయించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మరోవైపు నిత్యావసర సరుకులు, బియ్యం ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తుపాను కారణంగా కూరగాయల పంటలు దెబ్బతినడంతో రానున్న రోజుల్లో కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని, అదే జరిగితే ఇప్పటికే ధరల భారంతో సతమతమవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు పంటలు నష్టపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతుంటే, మరోవైపు పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు వినియోగదారులకు అందుబాటు ధరల్లో నిత్యావసర వస్తువులు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తుపాను పరిస్థితులను ఆసరాగా చేసుకుని కృత్రిమ కొరత సృష్టించడం, నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ చేయడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మార్కెట్‌లో బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. తుపాను నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులకు వెంటనే పరిహారం అందించడంతో పాటు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సహాయాన్ని అందించాలని డా. మేడపాటి ఇమ్మానుయేల్ కోరారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతులను ఆదుకోవడంతో పాటు సామాన్య ప్రజలపై నిత్యావసర ధరల భారాన్ని తగ్గించినప్పుడే నిజమైన ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

విజయసాయిరెడ్డి పార్టీలోకి టీడీపీ నేత

నెల్లూరు, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్) :

సీనియర్ నేత, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు ఓవీ రమణ తెలుగుదేశం పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆయన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.. పార్టీ ఒంటెద్దు పోకడలు నచ్చక పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. ఆయన విజయసాయిరెడ్డి కి అండగా నిలుస్తానని.. ఆయన ఏర్పాటు చేయబోయే కొత్త పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. విజయసాయిరెడ్డి నవంబర్ 11న పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి దసరా పండుగ సమయంలో పార్టీ ఏర్పాటు చేయాలని భావించారు..కానీ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుగా ఇతర కారణాల దృష్ట్యా నిర్ణయం మార్చుకున్నారు. ఈ నెలలోనే ఆయన కొత్త పార్టీ ప్రారంభించనున్నారు.విజయసాయిరెడ్డి గత నెలలో తిరుపతిలో తన పార్టీ గురించి ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడారు. అనంతరం మరుసటి రోజు శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేంకటేశ్వర స్వామిని విజయసాయి దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన ఆయన.. కొత్త పార్టీ విర్భావం, తనతో కలిసి పనిచేయబోయే వారి గురించి చెప్పుకొచ్చారు. కొత్త పార్టీకి స్వామి వారి ఆశీస్సులు పొందినట్లు తెలిపారు. అలాగే తన సహచుడు ఓవీ రమణను కొత్త పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. తాము గతంలో నాలుగేళ్ల పాటు టీటీడీ బోర్డు సభ్యులుగా కలిసి పని చేశామని విజయసాయిరెడ్డి గుర్తు చేసుకున్నారు. నూతన పార్టీలో ఇద్దరం కలిసి విజయం సాధిస్తామన్నారు. విజయసాయిరెడ్డి ఆహ్వానం మేరకు కొత్త పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు.తిరుపతికి చెందిన ఓవీ రమణ టీడీపీలో కీలక నేతగా ఎదిగారు. అయితే 2019లో ఆయన బీజేపీలో చేరారు.. 2020లో పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించారనే కారణంతో బీజేపీ ఆయనను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన తిరిగి టీడీపీలో చేరి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆయన గతంలో టీటీడీ పాలకమండలి సభ్యుడిగా కూడా పనిచేశారు. తిరుమల లడ్డూ నాణ్యత, ఆలయాల రక్షణ వంటి పలు అంశాలపై ఓవీ రమణ మాట్లాడారు. అయితే ఆయన టీడీపీకి రాజీనామా చేసి విజయసాయిరెడ్డి కొత్త పార్టీలో చేరతాననడం ఆసక్తికరంగా మారింది.

సన్నూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు





భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

రాయపర్తి, 3 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. మంగళవారం వారిద్దరూ ఆలయాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే, కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన వారు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలోని దేవాలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సునీత, జడ్పీ సీఈఓ వసంత, డీఆర్‌డీఓ నాగ పద్మజ, ఆర్డీఓ సుమ, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2026





విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం: ఐజీ గజారావు భూపాల్

హన్మకొండ, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026 (క్లస్టర్--డి) క్రీడా పోటీలు మంగళవారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐజీ గజారావు భూపాల్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజీ గజారావు భూపాల్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. పోలీసు విధుల్లో నిరంతరం ఎదురయ్యే పని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, జట్టుగా పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా, శారీరకంగా దృఢంగా ఉండాల్సిన అవసరం ఉందని ఐజీ తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక సామర్థ్యాలను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ యూనిట్ల నుంచి పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను ఐజీ గజారావు భూపాల్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడా నిర్వాహకులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి పోటీలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

మూడు రోజుల పాటు పోటీలు

5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2026లో భాగంగా నవంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, కిట్స్ కళాశాల, భీమారంలోని ఎస్‌వీఎస్ కళాశాల క్రీడా మైదానాల్లో పోటీలు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పోలీస్ యూనిట్లకు చెందిన సుమారు 1,458 మంది పోలీసు క్రీడాకారులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు. క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రాయల ప్రభాకర్ రావు, అదనపు డీసీపీలు బాలస్వామి, ఏసీపీలు నర్సింహారావు, సదయ్య, మధుసూదన్, జానీ నర్సింహులు, ఏఆర్ అదనపు డీసీపీలు సురేష్, శ్రీనివాస్, నాగయ్యతో పాటు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, క్రీడా నిర్వాహకులు, పోలీసు అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

డైరెక్టర్ నవీన్ నికోలస్‌తో డా. బరిగెల శివ ఆత్మీయ భేటీ

హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఇరువురు
డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డా. బరిగెల శివ
పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రముఖులు
విద్యారంగానికి సంబంధించిన అంశాలపై చర్చ
ఆత్మీయ వాతావరణంలో సాగిన మర్యాదపూర్వక కలయిక

హైదరాబాద్, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్):

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, ఐఏఎస్‌ను జై భీమ్ టీవీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకుడు డా. బరిగెల శివ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురూ ఆత్మీయంగా పలకరించుకుని పరస్పరం యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యారంగానికి సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా సంభాషించుకున్నారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది.





తెలంగాణ రక్షణ సేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా సోనూ భాయ్

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యం: రాకేష్ గైక్లాడ్
కవిత చేతుల మీదుగా నియామక పత్రం అందజేత
యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాలి

హైదరాబాద్ । నవంబర్ 3, 2026 । (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రక్షణ సేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా రాకేష్ గైక్లాడ్ (సోనూ భాయ్) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తన జన్మదినం సందర్భంగా పార్టీ కీలక బాధ్యతలు అప్పగించడంపై రాకేష్ గైక్లాడ్ కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యం

ఈ సందర్భంగా రాకేష్ గైక్లాడ్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తెలంగాణ రక్షణ సేనను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రేటర్ హైదరాబాద్‌పై తెలంగాణ రక్షణ సేన జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు.

యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత

యువత రాజకీయాల్లోకి వచ్చి ఉన్నత స్థాయికి ఎదగాలని రాకేష్ గైక్లాడ్ ఆకాంక్షించారు. యువతకు తగిన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజ అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయవచ్చని పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

సామాజిక న్యాయానికి ప్రాధాన్యత

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలకు బీసీ అభ్యర్థులను ప్రకటించడం సామాజిక న్యాయానికి పార్టీ ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోందని రాకేష్ గైక్లాడ్ అన్నారు. కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత, అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

తన జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల కవిత ఆశీర్వాదాలు తీసుకోవడంతో పాటు, అదే రోజున గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా నియామక బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని రాకేష్ గైక్లాడ్ పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మౌనిక నరేష్, సయ్యద్ అబూబకర్ బిన్ జాఫర్, సిర్పుల రవికాంత్, నంద్యాల అనిల్ కుమార్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం..



మతోన్మాదంపై దేశవ్యాప్తంగా గళమెత్తాలి!
అల్మాస్‌గూడ ఘటనపై డా. బరిగెల శివ ఆగ్రహం
బాధిత మహిళలకు న్యాయం చేయాలి..
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
మహిళల భద్రత, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు
ప్రజాస్వామ్యవాదులు ముందుకు రావాలి

హైదరాబాద్ । నవంబర్ 3, 2026 । జై భీమ్ న్యూస్

భారతదేశంలో మహిళలపై దాడులకు పాల్పడినా, మతం పేరుతో విద్వేషాన్ని రెచ్చగొట్టినా చూస్తూ ఊరుకునేది లేదని జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్, ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు డా. బరిగెల శివ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా అల్మాస్‌గూడలో ఇద్దరు మహిళలపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల గౌరవానికి భంగం కలిగించే ఇటువంటి ఘటనలను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలం

భారతదేశం భిన్న మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమని డా. బరిగెల శివ పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి తన మతాన్ని ఆచరించే స్వేచ్ఛతో పాటు సమానత్వం, గౌరవంగా జీవించే హక్కులను కల్పించిందన్నారు. ఎవరి విశ్వాసాలను వారు గౌరవించుకుంటూ, ఇతరుల హక్కులకు భంగం కలగకుండా జీవించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి అని తెలిపారు. ఇతరుల మత విశ్వాసాలను, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించకుండా దాడులకు దిగడం సమాజానికి ప్రమాదకరమని పేర్కొన్నారు.

మహిళలపై దాడులు నాగరిక సమాజానికి మచ్చ

అల్మాస్‌గూడలో ఇద్దరు మహిళలపై జరిగిన దాడి ఘటన తీవ్రంగా కలచివేసిందని డా. బరిగెల శివ అన్నారు. మహిళలపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని, ఇలాంటి ఘటనలు నాగరిక సమాజానికి మచ్చగా నిలుస్తాయని పేర్కొన్నారు. మతం పేరుతో విద్వేషాలు పెంచడం, వ్యక్తులపై దాడులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.

బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఈ ఘటనపై ప్రభుత్వం, పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలని డా. బరిగెల శివ కోరారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పడినట్లు నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు న్యాయం చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

మహిళల భద్రత కోసం ప్రజా ఉద్యమం

మతోన్మాదం, మత విద్వేషాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, సామాజిక న్యాయం కోరుకునే శక్తులు దేశవ్యాప్తంగా గళమెత్తాలని డా. బరిగెల శివ పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. ఇది కేవలం ఇద్దరు మహిళలకు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, దేశంలో ప్రతి మహిళ భద్రత, గౌరవం, స్వేచ్ఛకు సంబంధించిన కీలకమైన అంశమని ఆయన పేర్కొన్నారు. మహిళలపై దాడులకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని డా. బరిగెల శివ పిలుపునిచ్చారు.



అల్పపీడనం నుంచి సూపర్ తుపాను వరకు?

మురసు.. అర్నబ్.. హుద్ హుద్.. తిత్లీ.. మొంథా.. ఒగ్ని.. ఈ పేర్లు వినే ఉంటారు కదా..!గత కొన్నేళ్లలో వచ్చిన తుపానుల పేర్లు ఇవి.వీటన్నింటికీ ఒక పోలిక ఉంది. అదేంటని అనుకుంటున్నారా?! ఇవన్నీ అక్టోబరు, నవంబరు నెలలో సంభవించాయి. ఏటా బంగాళాఖాతంలో ఏర్పడుతున్న తుపానులలో ఎక్కువగా ఈ రెండు నెలల్లోనే ఉంటున్నాయని భారత వాతావరణ శాఖ చెబుతోంది.ఇంతకీ అక్టోబరు, నవంబరు నెలల్లోనే ఎక్కువగా తుపానులు ఏర్పడ్డానికి కారణమేమిటనే విషయంపై భారత వాతావరణ శాఖ, ఇన్ కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) ఈ తుపానులు ఏర్పడటంలో సముద్ర ఉష్ణోగ్రతలు కీలక పాత్ర పోషిస్తాయని అని ఇన్ కాయిస్ శాస్త్రవేత్త బి.శివయ్య చెప్పారు.భారత వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. 1891 నుంచి 2025 మధ్య బంగాళాఖాతంలో వాయుగుండాలు, తుపానులు, తీవ్ర తుపానులు కలిపి 1261 ఏర్పడ్డాయి.వీటిల్లో ఎక్కువగా రెండు నెలల కాలంలో.. అంటే అక్టోబరు, నవంబరులోనే వచ్చాయి.అంతేకాదు, ఈ రెండు నెలల్లో వచ్చే తుపానుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంది. బంగాళాఖాతంలో 1891 నుంచి 2025 వరకు తుపానులు, తీవ్ర తుపానులు కలిపి 541 వచ్చినట్లుగా భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఇందులో అక్టోబరులో 96, నవంబరులో 126లో ఏర్పడ్డాయి.అలాగే 1891 నుంచి 2025 మధ్య తీవ్ర తుపానులు 247 ఏర్పడగా.. అక్టోబరులో 44, నవంబరులో 76 వచ్చాయి. తుపానుల విషయంలో సముద్ర ఉష్ణోగ్రతలలు, గాలుల గమనం తీరు కీలకంగా మారతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.నైరుతి రుతుపవనాల తిరోగమనం(పోస్ట్ మాన్ సూన్) తర్వాత తుపానులు ఎక్కువగా తూర్పు తీరం వైపున ఏర్పడుతుంటాయని అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న చెప్పారు.”పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే అల్పపీడనాలు అండమాన్ కింద నుంచి బంగాళాఖాతంలోకి వచ్చి చేరుతుంటాయి.రుతుపవనాల ముందు మయన్మార్ తీరంలో సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుంటాయి. దానివల్ల అటువైపు తుపానులు వెళుతుంటాయి.కానీ, రుతుపవనాల తిరోగమనం తర్వాత బంగాళాఖాతంలో తూర్పు తీరంవైపు సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. దానివల్ల తూర్పు తీరంవైపు తుపానుల గమనం ఉంటుంది. ఇందుకు గాలుల గమనం కూడా సహకరిస్తుంది ‘’ అని చెప్పారు నాగరత్న.ఈ సమయంలో బంగాళాఖాతంలో సముద్రపు ఉష్ణోగ్రతలు సగటున 26.5 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటాయని వివరించారు.”సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు రెండు సీజన్లలో ఎక్కువగా రికార్డవుతుంటాయి. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఒకసారి? అక్టోబరు, నవంబరు సీజన్లలో మరోసారి ఎక్కువగా ఉంటాయి” అని బి.శివయ్య చెప్పారు.రుతుపవనాల తర్వాత శీతాకాలం వచ్చి సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు తగ్గడానికి కొంత ఆలస్యం అవుతుందని వివరించారు.ఈ పరిస్థితులతో అల్పపీడన ద్రోణి ఏర్పడటానికి పరిస్థితులు సహకరిస్తాయి” అని చెప్పారు.బంగాళాఖాతంలో ఏర్పడే తుపానులు ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా తీరం దాటడాన్ని గమనిస్తుంటాం.ఆంధ్రప్రదేశ్‌కు 1053.07 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరం ఉండగా, ఒడిశాకు 574.71 కిలోమీటర్ల పొడవైన తీరం ఉంది.తీరం పొడవు, తీరంలోని పరిస్థితుల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ వద్ద తుపానులు ఎక్కువగా తీరం దాటుతుంటాయని చెప్పారు నాగరత్న.”మచిలీపట్నం, నరసాపురం, కాకినాడ వద్ద తీరంలో మలుపులు ఉంటాయి.గోదావరి, కృష్ణా నదులు కలిసే ప్రాంతాలున్నాయి.తీరంలో ఉండే మలుపులు, సముద్రంలో నదులు కలిసే ప్రాంతాలు కూడా తుపానులను ఆకర్షించడానికి కారణమవుతాయి” అని వివరించారు.2026 అక్టోబరు.. అర్నబ్ అతి తీవ్ర తుపాను.. ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపురం సమీపంలో తీరం దాటింది. ఏపీపై పెను ప్రభావం చూపించింది.2026 నవంబరు.. మురసు తీవ్ర తుపాను.. ఇది ఆంధ్రప్రదేశ్ తీరంలోని నెల్లూరు సమీపంలో తీరం దాటింది.2014 అక్టోబరు.. హుద్ హుద్ తీవ్ర తుపాను.. ఏపీలో విశాఖపట్నంపై విరుచుకుపడింది.ఏపీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రికార్డుల ప్రకారం ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. పెను విధ్వంసం సృష్టించింది.ఇవేకాకుండా, ఏపీ చరిత్రలో అత్యంత తీవ్రమైన తుపానుగా కోస్తా తీర ప్రాంతవాసులు చెప్పుకొనే దివిసీమ తుపాను లేదా దివిసీమ ఉప్పెన కూడా 1977 నవంబరులోనే వచ్చింది.ఈ తుపాను కారణంగా 24 లక్షల మంది ప్రభావితం అయ్యారు. పదివేల మందికిపైగా చనిపోయారని అంచనా.1996 కాకినాడలో వచ్చిన తుపాను కూడా నవంబరు నెలలో సంభవించింది.2012లో కోస్తా జిల్లాలను కుదిపివేసిన నీలం తుపాను కూడా నవంబరులోనే సంభవించింది.సముద్రంలో ఏర్పడే అల్పపీడన ద్రోణి బలపడితే వాయుగుండగా మారుతుంది. వాయుగుండం బలపడి తీవ్ర వాయుగుండం.. ఆ తర్వాత తుపానుగా మారుతుంది.తుపానులలో గాలుల వేగాన్ని బట్టి విభజన ఉంటుందని భారత వాతావరణ శాఖ చెబుతుంది.ప్రభావాన్ని బట్టి తుపాను లేదా తీవ్ర తుపాను లేదా అతి తీవ్ర తుపానుగా వాతావరణ శాఖ వర్గీకరిస్తుంది. గాలుల వేగాన్ని బట్టి విభజన ఉంటుంది.గంటకు 31 కిలోమీటర్ల కంటే తక్కువగా గాలుల వేగం ఉంటే అల్పపీడన ద్రోణిగా పరిగణిస్తారు.గంటకు 31-49 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటే వాయుగుండం, 50-61 కిలోమీటర్ల వేగం ఉంటే తీవ్ర వాయుగుండంగా పిలుస్తారు.గంటకు 62-88 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటే తుపాను, 89-117 కిలోమీటర్ల వేగంతో గాలులు ఉంటే తీవ్ర తుపాను, 118-167 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తే అతి తీవ్ర తుపానుగా వాతావరణ శాఖ చెబుతుంది.అదే 168-221 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తే అత్యంత తీవ్రమైన తుపాను, 222 కిలోమీటర్లకు పైబడి గాలులు వస్తే సూపర్ తుపానుగా చెబుతారు.

తీరం దాటిన మురసు తుపాను.. తెల్లవారుజామున 3:30కు సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి, నవంబర్ 3 (జై భీమ్ న్యూస్) :

మురసు తుపాను తీరం దాటిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి అధికారులను అప్రమత్తం చేశారు. తెల్లవారుజామున 3:30 గంటలకు జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. తుఫాన్ రాత్రి ఒంటి గంటకు ఒంగోలు సమీపంలోని కొత్తపట్నం వద్ద తీరాన్ని తాకిందని, ఉదయం 6:30 గంటల కల్లా పూర్తిగా తీరం దాటుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆస్తి నష్టాన్ని కూడా వీలైనంత వరకు నివారించాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు రోడ్లపైకి రాకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, సబ్‌స్టేషన్ల పరిస్థితిపై ఆరా తీయగా, ప్రస్తుతం ఎక్కడా స్తంభాలు పడిపోలేదని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగలేదని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.సమీక్షలో భాగంగా పలు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయి వివరాలను సీఎంకు అందించారు. బాపట్ల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, రేపల్లె, చీరాల, వేటపాలెం ప్రాంతాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉందని కలెక్టర్ తెలిపారు. రెండుచోట్ల చెట్లు కూలగా, వాటిని వెంటనే తొలగించామన్నారు. నెల్లూరులో 7 చోట్ల, ఒంగోలు జిల్లాలో 5 ప్రాంతాల్లో చెట్లు కూలిపోగా, సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టి తొలగించారని సంబంధిత కలెక్టర్లు వివరించారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ, నాగాయలంకలో వర్షం ఎక్కువగా ఉందని, గుంటూరు జిల్లాలో వర్షపాతం నమోదైనా ఎలాంటి నష్టం జరగలేదని కలెక్టర్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో చిరు జల్లులు పడుతున్నాయని, మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో ముందుజాగ్రత్తగా కొన్ని కుటుంబాలను శిబిరాలకు తరలించామని కలెక్టర్ లక్ష్మీషా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నుంచి ఆర్టీజీఎస్‌లోనే ఉండి తుపాను పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు. రాత్రి 10 గంటలకు ఒకసారి, తెల్లవారుజామున మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించడమే కాకుండా, ప్రతి గంటకు అధికారుల నుంచి సమాచారం తీసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. తుపాను సహాయక చర్యలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌కు కూడా ఏర్పాట్లు చేశామని కలెక్టర్లు సీఎంకు తెలియజేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

126 కింగ్’ మూవీకి రికార్డ్ బ్రేకింగ్ స్టార్ట్

షారుఖ్ ఖాన్ నటిస్తోన్న లేటెస్ట్ మూవీ ‘కింగ్’ నుంచి తొలి పాట ‘తూ మిల్ జాయే’ నవంబర్ 2న విడుదలైన సంగతి తెలిసిందే. షారుఖ్ ఖాన్ 61వ పుట్టినరోజు సందర్భంగా ఈ పాటను రిలీజ్ చేశారు. విడుదలైన 24 గంటల్లోనే ఈ రొమాంటిక్ సాంగ్ అన్ని డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో కలిపి ఏకంగా 6 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది. ఒక్క యూట్యూబ్‌లోనే 3.63 కోట్లకు పైగా వ్యూస్ దక్కించుకుంది. దీంతో ‘తూ మిల్ జాయే’ సాంగ్ సరికొత్త రికార్డు సృష్టించింది. యూట్యూబ్‌లో వచ్చిన వ్యూస్‌తోనే ‘తూ మిల్ జాయే’ పాట ఇండియన్ సినిమా పాటల్లో ఆల్‌టైమ్ 24 గంటల వ్యూస్ రికార్డుల్లో అగ్రస్థానానికి చేరుకుంది. ఇప్పటివరకు ఈ రికార్డు షారుఖ్ ఖాన్ బ్లాక్‌బస్టర్ మూవీ ‘జవాన్’లోని ‘జిందా బందా’ పాట పేరిట ఉండేది. ఈ పాట 24 గంటల్లో 3.46 కోట్ల వ్యూస్ సాధించి రికార్డు సృష్టించింది. అయితే ఇప్పుడు ‘తూ మిల్ జాయే’ ఆ రికార్డును అధిగమించింది. అంతేకాదు.. ‘గుజ్జు పటాకా’ (3.40 కోట్లు), ‘జై శ్రీరామ్’ (3.22 కోట్లు), ‘రామ్ సియా రామ్’ (3.21 కోట్లు) పాటలను కూడా వెనక్కి నెట్టి సరికొత్త రికార్డు నెలకొల్పింది. దీంతో షారుఖ్ ఖాన్ ‘కింగ్’ సినిమా పాట విడుదలైన తొలి రోజే సంచలనం సృష్టించింది. షారుఖ్ ఖాన్, దీపికా పదుకొణె వంటి క్రేజీ ఆన్‌స్క్రీన్ జోడీ మరోసారి ‘తూ మిల్ జాయే’ పాటతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అరిజిత్ సింగ్, మధుబంతి బాగ్చి ఈ పాటను ఆలపించారు. సచిన్-జిగర్ సంగీతం అందించగా.. కుమార్ సాహిత్యం రాశారు. అంతర్జాతీయ పాప్ సింగర్ ఎడ్ షీరన్ కూడా ఈ పాటలో భాగం కావటం విశేషం. ‘కింగ్’ సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఈ పాటను రూపొందించారు. రొమాన్స్‌తో పాటు యాక్షన్ సన్నివేశాలు, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ఆకట్టుకుంటోంది. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 24న విడుదల కానున్న ‘కింగ్’ సినిమాపై ఈ పాట మరింత అంచనాలను పెంచుతోంది. మొత్తానికి సినిమా విడుదలకు ముందే ‘తూ మిల్ జాయే’ పాట భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.





మిస్ కాళికా మిస్సింగ్” సినిమా ట్రైలర్ విడుదల

కొన్ని సినిమా టైటిల్స్ చూస్తుంటే వెరైటీగా ఉంటాయి. గమ్మత్తుగా అనిపిస్తాయి. అటువంటి గమ్మత్తైన టైటిల్తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా “మిస్ కాలికా మిస్సింగ్” జె ఎస్ వి వి ఎంటర్ టైన్ మెంట్స్ మరియు ఎస్ఎస్ ఆర్ట్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం “మిస్ కాళికా మిస్సింగ్”. సత్య ధనేకుల దర్శకత్వంలో రామకృష్ణ, పదిమల యమున సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈ నెలాఖరుకు ప్రేక్షకుల ముందుకు రానుంది . ఈ సందర్భంగా చిత్ర ట్రైలర్ను చిత్రీ యూనిట్ నేడు విడుదల చేసింది. ఈ సందర్భంగా నిర్మాతలు రామకృష్ణ, యమునలు మాట్లాడుతూ”ప్రేక్షకులందరికీ పరిచయం ఉన్న ఆర్టిస్టులతో మేము తీసిన “మిస్ కాళికా మిస్సింగ్” అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి..మా చిత్రం పూర్తి సస్పెన్స్ తో సాగే ఎంటర్టైన్మెంట్ చిత్రం. మునిపెన్నడు చూడని కథనం తో ఈ మూవీ చిత్రీకరణ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. మ్యూజిక్ పరంగా ఈ చిత్రం డెఫినెట్ గా మంచి మార్కులు తెచ్చుకుంటుంది .ఈ చిత్రాన్ని ఈ నెలాఖరు కు ప్రేక్షకులు ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాము” అని అన్నారు. ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ గా వినీత్ చంద్ర, డాలీషా తో పాటు ఎస్తేర్,అజయ్ ఘోష్, బ్రహ్మాజీ ,ఆలీ ,జ్యోతి, నాగ మహేష్, గుండు సుదర్శన్ తదితరులు నటించిన ఈ చిత్రానికి ఛాయాగ్రహం :శివ దేవరకొండ.

కల్ట్ సీక్వెల్ ‘ఈఎన్ఈ రిపీట్’ సినిమా ట్రైలర్ లాంచ్

ఈ నగరానికి ఏమైంది’ సినిమాలోని క్రేజీ గ్యాంగ్ మళ్లీ కలుసుకోబోతున్న సమయం ఆసన్నమైయింది. ఈ కల్ట్ సినిమాకు సీక్వెల్‌గా రూపొందుతున్న ‘ఈఎన్ఈ రిపీట్’ నవంబర్ 19న విడుదల కానుంది. తరుణ్ భాస్కర్ ధాస్యం రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సీక్వెల్‌లో విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి మరోసారి కలిసి నటిస్తున్నారు. ప్రేక్షకులకు ఎంతో ఇష్టమైన ఈ కాంబినేషన్ మళ్లీ తెరపైకి వస్తుండటంతో సినిమాపై సహజంగానే అంచనాలు పెరిగాయి. ఎస్ ఒరిజినల్స్, రూట్‌నోడ్ సినిమా బ్యానర్లపై సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. మొదటి పార్ట్ ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. వివేక్, తన స్నేహితుల గ్యాంగ్‌తో కలిసి ఒక వైల్డ్ సర్వైవల్ ఫిల్మ్ తీయడానికి బయలుదేరుతాడు. ఈ ప్రయాణంలో ఆ గ్యాంగ్‌కు వరుసగా ఎన్నో క్రేజీ, ఊహించని సంఘటనలు ఎదురవుతాయి. గందరగోళం, ఉత్సాహంతో నిండిన ఒక ఎంటర్‌టైనింగ్ జర్నీని ఈ సినిమా అందించబోతోందనే హింట్ ఇచ్చింది. తరుణ్ భాస్కర్ ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు. కథనాన్ని చాలా ఆసక్తికరంగా, ఉత్సాహభరితంగా ప్రజెంట్ చేశారు. ఫన్, మ్యాడ్‌నెస్, థ్రిల్స్‌తో పాటు తరుణ్ భాస్కర్ మార్క్ క్విర్కీ డైలాగ్స్ ట్రైలర్‌లో ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమా ప్రేక్షకులకు పూర్తిస్థాయి ఎంటర్‌టైనింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోందని ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ సినిమాలో అందరికీ ఎంతో ఇష్టమైన ఇఐఇ గ్యాంగ్ తిరిగి రావడం బిగ్గెస్ట్ హైలైట్. వివేక్ పాత్రలో విశ్వక్ సేన్, కౌశిక్‌గా అభినవ్ గోమఠం, ఉప్పుగా వెంకటేష్ కాకుమాను, కార్తీక్‌గా శ్రీనాథ్ మాగంటి మరోసారి కనిపించనున్నారు. ఒరిజినల్ క్యారెక్టర్స్ అన్నీ మళ్లీ ఒక్కచోట చేరి తమ మధ్య ఉన్న స్నేహాన్ని, కామెడీని తెరపై పంచుకోవడం ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇస్తుంది. ట్రైలర్‌లో అనీషా అంబ్రోస్ కూడా కనిపించారు. సీక్వెల్‌లో మరింత ఆసక్తిని పెంచేందుకు కొన్ని కొత్త పాత్రలను కూడా పరిచయం చేస్తున్నారు. శివాత్మిక రాజశేఖర్, ప్రియదర్శిని రామ్ కొత్తగా ఈ సినిమాలో చేరారు. వీరి పాత్రలు కథకు మరింత కొత్తదనాన్ని తీసుకురానున్నాయి. దీంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. టెక్నికల్‌గా సినిమాటోగ్రాఫర్ ఏజే ఆరోన్ తన అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టుకున్నారు. సంగీత దర్శకుడు వివేక్ సాగర్ అదిరిపోయే, ఎనర్జిటిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ట్రైలర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లారు. కథలోని మ్యాడ్‌నెస్‌ను మరింత పెంచేలా ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తంగా ‘ఇఐఇ ఖీవజూవజీబీ’ ఒరిజినల్ సినిమాలోని స్పిరిట్‌ను తిరిగి తీసుకొస్తూనే, కొత్త తరహా మ్యాడ్‌నెస్, నోస్టాల్జియా, డ్రామా, ప్రేక్షకులు మొదటి పార్ట్‌లో ఇష్టపడిన అన్ని అంశాలతో రూపొందిన మంచి ఎంటర్‌టైనర్‌లా కనిపిస్తోంది. ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ముఖ్యంగా ఒరిజినల్ సినిమాను ఇష్టపడే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ‘ఇఐఇ ఖీవజూవజీబీ’ ఒకటిగా నిలవనుంది. డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. పెళ్లి చూపులు విజయం తర్వాత ఎలాంటి సినిమా చేయాలని ఆలోచిస్తున్నప్పుడు, నా జీవితంలో ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా సరే, నా చుట్టూ ఎప్పుడూ నలుగురు స్నేహితులు నన్ను అంటిపెట్టుకుని ఉండేవారు. అలాంటి ఫ్రెండ్‌షిప్ గురించి సినిమా చేస్తే బాగుంటుందని చేసిన సినిమానే ఈ నగరానికి ఏమైంది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ చేస్తున్నప్పుడు కూడా మా కాంపిటీషన్ మళ్లీ ఆడియన్సే. ప్రేక్షకుల అంచనాల గురించే నాకు భయం ఉంది. దీనికి ఎలాంటి ట్రైలర్ కట్ చేయాలని ఆలోచిస్తున్నప్పుడు, ఈ నగరానికి ఏమైంది సినిమాకు ఒక ఎపిక్ వెర్షన్‌లా ఉండాలని రూపొందించిన ట్రైలర్ ఇది. చాలా మంచి పాజిటివ్ ఎనర్జీతో చేసిన సినిమా ఇది. ఆ పాజిటివ్ ఎనర్జీ అందరికీ స్ప్రెడ్ అవుతుంది. మీరందరూ ఫ్యామిలీతో కలిసి హ్యాపీగా రండి. థియేటర్లలో చాలా ఎంజాయ్ చేస్తారు. ఎక్కడికి వెళ్లినా సరే, ఈ నగరానికి ఏమైంది 2 ఎప్పుడు వస్తుందని అడుగుతుండేవారు. మీ అందరికీ ఆ ప్రేమను తిరిగి ఇవ్వడానికి వచ్చాను. సినిమా మొద చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. కచ్చితంగా మీరందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. టైమ్ ఎంత బాగుందంటే, స్క్రీన్ నంబర్ 2లో నా సినిమా నడుస్తోంది. స్క్రీన్ నంబర్ 4లో నా నెక్స్ట్ సినిమా ట్రైలర్ లాంచ్ అవుతోంది. ఈ ట్రైలర్ చూసినప్పుడు నిజంగా ఒక అద్భుతంలా అనిపించింది. నవంబర్ 19న నా సినిమా రిలీజ్ అవుతుంది. చాలా గర్వంగా వరల్డ్ వైడ్ రిలీజ్ అని చెప్పుకునే సినిమా ఇది. తరుణ్ ప్రాణం పెట్టి సినిమా చేశారు. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని తీసిన సినిమా ఇది. మీరందరూ నవ్వుతారు, ఆనందంతో ఏడుస్తారు. సినిమాలో



చాలా జరుగుతాయి. మీ అందరి ప్రేమకు కృతజ్ఞతలు. శ్రీనాథ్ మాగంటి మాట్లాడుతూ.. ఈ ట్రైలర్ చూసిన తర్వాత నాన్‌స్టాప్‌గా గూస్‌బంప్స్ వస్తూనే ఉన్నాయి. ఈ నగరానికి ఏమైంది సినిమా చూసినప్పుడు ఒక నటుడిగా కచ్చితంగా ఇలాంటి సినిమాల్లో భాగం కావాలనిపించింది. ఇందులో భాగం కావడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టింది.కచ్చితంగా ఇది ఒక మంచి ఫన్ రైడ్. ఈ సినిమా కోసం నన్ను రిఫర్ చేసిన విశ్వక్ గారికి కృతజ్ఞతలు. తరుణ్ భాస్కర్ గారు నన్ను ఎంతగానో నమ్మారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. నవంబర్ 19న థియేటర్స్‌లో కలుద్దాం. అభినవ్ గోమఠం మాట్లాడుతూ.. ఈ సినిమాను మీ అందరి ప్రేమ కోసం చేశాం. ఈ నగరానికి ఏమైంది సినిమా రిలీజ్ అయినప్పుడు నేను పెద్దగా ఎవరికీ తెలియదు. కానీ ఆ సినిమా తర్వాత ఎంతగానో అభిమానించారు. మీ అందరి ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నగరానికి ఏమైంది ఫ్యాన్స్‌ను మరొకసారి మెప్పించడం అంత ఈజీ కాదు. తరుణ్ చాలా అద్భుతమైన కథ రాశారు. చాలా నిజాయితీగా తీశారు. మీ అందరి ఎదురుచూపులకు తగిన సినిమా వస్తోంది. మీరందరూ ఎంజాయ్ చేసే సినిమా ఇది. వెంకటేష్ కాకుమాను మాట్లాడుతూ.. ఈ నగరానికి ఏమైంది సినిమాకు మీరు ఎంతో ప్రేమను చూపించారు. అదే ఇంటెన్షన్‌తో ఇప్పుడు ఈ సినిమాకు పని చేశాను. మరొకసారి అందరితో కలిసి నటించడం చాలా వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. నవంబర్ 19న అందరం థియేటర్స్‌లో కలుద్దాం. అనిషా మాట్లాడుతూ.. మనందరికీ సినిమా అనేది ఒక ఎమోషన్. ఈ నగరానికి ఏమైంది కూడా మనందరిలో ఒక ఎమోషన్ క్రియేట్ చేసింది. తప్పకుండా ఈ పార్ట్ 2 కూడా మీ అందరికీ ఒక మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. శివాత్మిక మాట్లాడుతూ.. తరుణ్ భాస్కర్ గారికి చాలా థ్యాంక్స్. ఆయనకు నేను అభిమానిని. నాకు ఈ నగరానికి ఏమైంది సినిమా చాలా ఇష్టం. ఇప్పుడు పార్ట్ 2లో ఉండటం చాలా హ్యాపీగా ఉంది. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను. నిర్మాత సృజన మాట్లాడుతూ...ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా హ్యాపీగా ఉంది. ఈసారి మీరు మీ ఫ్రెండ్స్ అందరితో కలిసి సినిమా చూసి ఎంజాయ్ చేస్తారు. ఆ తర్వాత మీ పేరెంట్స్‌ను కూడా థియేటర్స్‌కు తీసుకొస్తారు. అది నా గ్యారెంటీ. ఇది తరుణ్ భాస్కర్ సినిమాకి ఫ్రెండ్‌షిప్ కు రాసిన ఒక లవ్ లెటర్. ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు. నటీనటులు: విశ్వక్ సేన్, శ్రీనాథ్ మాగంటి, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM